సమగ్రాభివృద్ధికి గ్రామసభలు

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని గార్గేయపురం అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. శుక్రవారం కర్నూలు మండలం గార్గేయపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు.గ్రామ సభలో ఉపాధి హామీ, తాగునీరు, రోడ్లు తదితర అంశాలకు సంబంధించి గ్రామాలకు అవసరమైన పనుల గురించి చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ గార్గేయపురం గ్రామానికి అవసరమైన పనులు, గ్రామ సభలో ప్రజలు చెప్పిన సమస్యలపై డ్రెయిన్స్, రోడ్లు, డ్రింకింగ్ వాటర్ తదితర సమస్యలను గుర్తించి ఒక తీర్మానాన్ని రూపొందించుకుని, నిధులు రాగానే ప్రణాళికా బద్ధంగా పనులు చేస్తామని కలెక్టర్ వివరించారు. గార్గేయ పురంలో 1950 హౌస్‌హోల్డ్‌లలో అందరికీ పవర్ కనెక్షన్ ఉందని, ఏ ఇంటికైనా పవర్ కనెక్షన్ లేకపోతే గ్రామసభలో అర్జీ ఇచ్చిన వెంటనే కనెక్షన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి 920 ఇళ్లకు కనెక్షన్ లు ఉన్నాయని, ఇంకా వెయ్యి దాకా పెండింగ్‌లో ఉన్నాయని, జల్జీవన్ మిషన్ కింద నిధులు రాగానే పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లను ఇప్పిస్తామన్నారు. 500 ఇళ్లకు టాయిలెట్స్ లేవని, వీరికి స్వచ్ఛభారత్ కింద టాయిలెట్స్ మంజూరు చేయాలని కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. 600 మందికి గ్యాస్ కనెక్షన్‌లేవని, వారికి ఎల్పీజీ కనెక్షన్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామానికి 3 ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులు కావాలని ప్రజలు కోరారని, వాటికి ఎస్టిమేట్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్రెయినేజీ, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వెంటనే చేపట్టాలన్నారు. అవసరమైన ప్రదేశాలలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో సిసి రోడ్స్, సీసీ డ్రెయిన్స్ వర్క్స్‌కు సంబంధించి రూ.4 కోట్ల 67 లక్షల పనులకు తీర్మానం చేశామన్నారు. ఇది కాకుండా అదనంగా స్మశాన వాటికకు కాంపౌండ్‌వాల్, అప్రోచ్ రోడ్డు, స్కూల్ కు కాంపౌండ్ వాల్, అంగన్వాడి భవనం, పశు వైద్యశాల కావాలని ప్రజలు కోరారని, వాటికి కూడా ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు వారి పొలాలలో నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వచ్చినప్పుడు కుంటలలో నీరు నిలవడం వల్ల, అవసరమైన సమయాల్లో ఈ నీటిని వాడుకోవచ్చని కలెక్టర్ సూచించారు. రైతులు ఎప్పుడు ఒకే రకమైన పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని, ముఖ్యంగా ఉద్యాన పంటలకు సంబంధించి డిమాండ్ ఉన్న పంటల సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు వాడకుండా, నేచురల్ ఫార్మింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో ఉండే భూ సమస్యల గురించి కూడా ప్రజలు తన దృష్టికి తెచ్చారని, ఇందుకు సంబంధించి వచ్చే నెల నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తామన్నారు. కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామల సమస్యలను తెలుసుకుని, పరిష్కరించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఆర్ఓఆర్, అడంగల్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద నిధులు రాగానే గ్రామాల్లో ఉండే సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే గ్రామ పంచాయతీల అభివృద్ధి చాలా కీలకమన్నారు. గ్రామాలలో సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈరోజు దాదాపుగా 13,326 గ్రామ సభలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ప్రభుత్వం వచ్చిన అతికొద్ది రోజుల్లోనే నియోజకవర్గానికి రూ.8 కోట్ల బడ్జెట్ కేటాయించిందని, ఒక్కో మండలానికిరూ. 2 కోట్లు మంజూరు చేశామన్నారు. గ్రామాల్లో ఉన్న వక్ఫ్ బోర్డ్ భూములను పరిరక్షిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తొలుత టంగుటూరి ప్రకాశం జయంతి సందర్భంగా కలెక్టర్, కర్నూలు ఎంపీ, కోడుమూరు ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, సర్పంచి సోమేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాష, వేదికపై ఎంపి నాగరాజు, ఎమ్మెల్యే బి.దస్తగిరి

మెరుగైన వైద్య సేవలందించాలి

- విద్యార్థులకు రుచికరమైన భోజనం
- కర్నూలు మండలం గార్గేయపురంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ (సాంఘిక సంక్షేమ) బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రోజుకు ఎన్ని ఓపిలు వస్తాయి? ఆస్పత్రిలో ప్రసవాలు జరుగుతున్నాయా?ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమీటర్లు ఉన్నాయా? ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం కింద గర్భిణీ స్త్రీలకు ప్రసవం తర్వాత అందచేస్తున్న ఆర్థిక ప్రోత్సాహం పురోగతి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్,ఫార్మసీని పరిశీలించారు.. రోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారు, డెంగ్యూ, మలేరియా కేసుల నమోదు, ఫార్మసీలో మందుల నిల్వ గురించి అడిగి తెలుసుకున్నారు.. గడువు ముగిసిన మందుల గురించి ముందుగానే డాక్టర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. అన్నం, పప్పు గుడ్డు, చిక్కీల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాల ఆవరణంలోకి రాత్రి సమయాల్లో బయటి వ్యక్తులు వచ్చి మద్యతాగి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. ప్రతి రోజూ పాఠశాల పరిసరాల్లో పెట్రోలింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉన్న ప్రభుత్వ (సాంఘిక సంక్షేమ) వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఓపెన్ ఎయిర్‌లో పెట్టడం వల్ల ఆహారంలో ఏదైనా పడి కలుషితమయ్యే ప్రమాదం ఉంటుందని, షెడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని హెడ్ మాస్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, మెడికల్ ఆఫీసర్ బి.జయలక్ష్మి, డా.హేమలత, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్లోని వంకను పరిశీలించిన ఇరిగేషన్ జెఇ

- కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఒడ్లోని వంకను పూడ్చి ప్లాట్లు వేయడం ద్వారా నీళ్లు ఎస్‌సి కాలనీ, ఎస్‌సి హాస్టల్‌లోకి నీళ్లు ప్రవేశించేవి. ఈ సమస్యపై గత సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్ స్పందించి ఈ సమస్యను ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ఇరిగేషన్ జెఇ నాగరాజరావు గ్రామంలోని వడ్లోనివంకను శుక్రవారం పరిశీలించారు. ఈ సమస్యలను త్వరలో రెవెన్యూ , ఇరిగేషన్ ఉన్నతాధికారులకు వారి ద్వారా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.రామకృష్ణ, మండల కార్య దర్శి కె.మధు మాట్లాడుతూ ఇక్కడ ఉండే రియల్ ఎస్టేట్ వాళ్లు, రాజకీయ నాయకులు కుమ్మక్కై వంకను కబ్జా చేసి యథేచ్ఛగా ప్లాట్ల చేసి అమ్ము కుంటున్నారని తెలిపారు. వర్షం వచ్చినప్పుడల్లా వర్షం నీరు గ్రామంలోకి ప్రవహించి ఎస్సీ కాలనీ అంతా నీటి కుంటను తలపిస్తుందని అన్నారు. అక్కడనే ఎస్సీ హాస్టల్ ఉందని, నీరంతా ఎస్సీ హాస్టల్ కు వెళ్లడం వలన విషపురుగులు హాస్టల్లోకి వస్తున్నాయని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ అనారోగ్యా ల బారిన పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి పూడ్చిన వంకను తిరిగి మామూలు స్థితికి తేవాలని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, వంక నీటి నుండి ప్రజలను కాపాడాలని కోరారు. లేకపోతే గ్రామంలోని ప్రజలను రాజకీయాలతో సంబంధం లేకుండా ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

గ్రామంలో పర్యటిస్తున్న నాయకులు

నూతన నేర చట్టాలను రద్దు చేయాలి

- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ. నల్లప్ప

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్రం ప్రభుత్వం 2023లో తెచ్చిన నూతన నేర చట్టాలను ఈనెల ఒకటి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ న్యాయసురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం పేరుతో అమలు లోకి తెచ్చారని ఇందులోని ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేసే నూతన నేర చట్టాలను రద్దు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ. నల్లప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం కర్నూలు బుధవారపేటల కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యులు విజయమ్మ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నల్లప్ప మాట్లాడుతూ పాత చట్టాలు ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్సు యాక్టుల స్థానంలో వాటిని తెచ్చారన్నారు. భారతీయ న్యాయ సురక్ష సంహిత పేరుతో తెచ్చిన చట్టంలో ఫిర్యాదు చేసిన 14 రోజుల వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోగా నిర్వీర్యం చేసే విధంగా కొత్త చట్టంలో ఉందన్నారు.

దళిత, గిరిజనులపై దాడులు జరిగితే దిక్కెవరు : బిఎన్ఎస్ఎస్ 173 (3) లో ఎఫ్ ఐ ఆర్ కి సంబంధించి స్థానిక పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేయాలనే దానిని లేకుండా చేస్తూ డిఎస్‌పి అనుమతి తీసుకోవాలనే పేరుతో 14 రోజులు పెండింగులో పెట్టే వీలును కల్పిస్తుందన్నారు. విచారణ చేసి 14 రోజులలో డిఎస్‌పి కింది అధికారులకు కేసు నమోదు చేయాలని ఆదేశించవచ్చు లేదా తిరస్కరించవచ్చని తెలిపారు. ఈ 14 రోజుల కాలంలో అనేక రూపాలలో ఫిర్యాదు చేసిన వ్యక్తిపై ఒత్తిడిని తెచ్చి రాజీలకు, అనుమానాలకు అవకాశాలను కల్పిస్తుందన్నారు. దీనివల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి సామాజిక తరగతులకు చెందిన ప్రజలకు సత్వర న్యాయం జరగదన్నారు.

కొత్త చట్టాల్లో సెక్షన్ 15 కొత్తగా పోలీసులను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా నియమించే వీలు కల్పిస్తుందని, బ్రిటీష్ వారు తెచ్చిన చట్టంలో రెవెన్యూ అధికారులను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా ఉన్నప్పటికీ జ్యుడీషియరీలో సంబంధం లేకుండా పెట్టారన్నారు.రిమాండ్ చేయడానికి రెవెన్యూ అధికారులకు లేదన్నారు.

బెయిల్ వచ్చే అవకాశాలు లేకుండా చేస్తూ పోలీసు కస్టడీ ఎప్పుడైనా తీసుకునే అధికారం : పోలీస్ కస్టడీకి 15 రోజులు అనే నిబంధన పాతదే అయినా కొత్త చట్టంలో 45 నుంచి 60 రోజుల లోపల దపదపాలుగా ఎప్పుడైనా పోలీసు కస్టడీలోకి 15 రోజులపాటు తీసుకునే హక్కును కల్పిస్తున్నదని, ఇది అప్రజాస్వామికమైనదన్నారు. బెయిల్ 45-60 రోజుల వరకు వచ్చే అవకాశం లేదన్నారు. ప్రజా తంత్ర హక్కుల కోసం, ప్రజా సమస్యలపై పని చేసే వ్యక్తుల ను, సంఘాలపై ఉక్కుపాదం మోపే విదంగా కొత్త చట్టం బిఎన్ఎస్- ఎస్ సెక్షన్ 189 (7) చట్టవిరుద్ధమైన సమావేశం పేరుతో చర్యలు తీసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. దీనివల్ల ప్రజల స్వతంత్ర హక్కులను కాలరాస్తుందన్నారు. ఐపిసి లో లేని సెక్షన్లను భారత న్యాయ సంహితలో ఊపా ఉగ్రవాద నిరోధక చట్టాలను చేర్చడం ద్వారా మరింత ప్రమాదంలోకి నెట్టబడిందని, ఇప్పటికైనా ప్రజలందరూ ఐక్యం కావడం ద్వారా ప్రజాతంత్ర హక్కులకు భంగం కలిగించే ఈ చట్టాలను ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు పాల్గొని మాట్లాడారు.

మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప

టంగుటూరికి ఘనంగా నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. కర్నూలు డిసిసి కార్యాలయంలో జరిగిన జయంతి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.బాబురావు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, కాంగ్రెస్ నాయకులు కర్నూలు షేక్ జిలానిబాష, అనంతరత్నం, బి.బతుకన్న, కె.వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్, సయ్యద్‌నవీద్, ఎస్.ప్రమీల, డాక్టర్ సుభాన్, షేక్‌ఖాజా హుస్సేన్, వెంకట రాముడు పాల్గొన్నారు.

రాయలసీమ వర్సిటీలో : రాయలసీమ యూనివర్సిటీలో టంగుటూరు ప్రకాశం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ పి వెంకటేశ్వర్లు, సిడిసి డీన్ సివి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలీసుల అవగాహన

కర్నూలు వాసవి కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎక్సైజ్ సి రాజేంద్రప్రసాద్ . కర్నూలు ఒకటవ పట్టణ సిఐ రామానాయుడు ఆధ్వర్యంలో కర్నూలు వాసవి మహిళా కళాశాలలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే నషాలు, ముందస్తు జాగ్రత్తలు... ఫేక్ కాల్స్ , తదితర మోసాలు గురించి తెలిపారు. బాల్య వివాహాల అనర్థాలు , ఫోక్సో చట్టం, డ్రగ్స్ దుష్పరిణామాలు, డయల్ - 100, తదితర అంశాలపై వివరించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి , మాదకద్రవ్యాలు ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14500 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇచ్చినా వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత భవిష్యత్తును మంచిగా మార్చుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న కర్నూలు ఒకటవ పట్టణ సిఐ రామానాయుడు

గతంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టాయి

-నన్నూరులో రూ 45 లక్షల పనులకు ఆమోదం
-ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టాయని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను పెద్ద ఎత్తున విడుదల చేస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్ మండలంలోని నన్నూరు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఒ నాగ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తదితర పనులకు 45 లక్షల నిధులను విడుదల చేయాలని కోరుతూ తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రానున్న కాలంలో నిధులను ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పంట పొలాలకు రహదారులు లాంటి సౌకర్యాలను కల్పించేందుకు పనులను గుర్తిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

నన్నూరు సభలో మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి

ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ బాలకృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు తిప్పన, సర్పంచి బ్రహ్మయ్య, తహశీల్దార్ వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి,గ్రామ నాయకులు విజయుడు, ఖాజమియ్యా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని సక్రమంగా అమలు చేయాలి

ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న డిమాండ్ చేశారు. కేతవరం, నన్నూరు, పూడిచెర్ల ,లొద్ది పల్లె, ఓర్వకల్ శకునాల, కాలువ గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని పేదలు రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టాలని కోరుతూ వినతి పత్రాలను నన్నూరులో ఎమ్మెల్యే గౌరు చరితకు అందజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, రైతు సంఘం మండల నాయకులు ఎస్ మధుసూదన్.వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామస్వామి, వెంకటస్వామి, నాగరాజు, శేషయ్య పాల్గొన్నారు.

గ్రామ సభలతో అభివృద్ధి పరుగులు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

గ్రామ సభల ద్వారా అన్ని గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి అన్నారు. కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో సర్పంచ్ సుంకులమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ మండల అధికారులు ఉపాధి హామీ పనుల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉలిందకొండ గ్రామ అభివద్ధికి సాయశక్తుల తోడ్పాటును అందిస్తానని భారీగా నిధులు కేటాయిస్తామని అన్నారు అదేవిధంగా బీసీ కాలనీ రోడ్లు .కాలువల పనులకు రూ 40 లక్షల నిధులు కేటాయించామన్నారు. ఉలిందకొండ గ్రామ చెరువుకు హంద్రీనీవా నుంచి నీరు జనవరిలోగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధిహామి పనులను గుర్తించి మంజూరు చేపిస్తామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి సిఇఒ పివి రమణ, ఎంపిటిసిలు, ఎంపిడిఒ చంద్రశేఖర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి రవికిషోర్, ఎపిఒ మద్దిశ్వరమ్మ గ్రామపెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

ప్రమాదాలుకు,ప్రజల ఇబ్బందులకు కారణం ఎన్‌హెచ్ 44 నిర్మాణ లోపాలే
స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్ : బెంగళూరు- హైదరాబాద్ రోడ్డుపై అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు డి .రంగయ్య, ఎండి.యూనుస్, ఎస్. అన్వర్ బాష, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి విమర్శించారు. 4 రోజుల క్రితం మసీదులో ప్రార్థన చేసేందుకు వెళ్తున్న ఇమామ్ ఎస్. అబ్దుల్ రహిమాన్ బళ్లారి చౌరస్తా సమీపంలో ప్రమాదంలో మరణించారని, ఈ రకంగా అనేకమంది మరణిస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు?, దేశంలో ఎక్కడా లేని విధంగా బాలాజీ నగర్ ప్రాంతంలో అశాస్త్రీయంగా హైవే రోడ్డు నిర్మాణం జరిగిన్నారు. ఎన్‌హెచ్.44 నిర్మాణంలో జరిగిన లోపాలే ఈ ప్రమాదాలకు కారణమని తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించకుండా హైవే రోడ్డు నిర్మాణం చేసి ప్రజల ఇబ్బందులకు, ప్రమాదాలకు అధికారులే కారణమైయ్యాన్నారు. కొన్నిచోట్ల సర్వీసు రోడ్ల స్థలాన్ని హైవే రోడ్డులో కలిపేసుకున్నారని, సర్వీసు రోడ్డు కోసం వదిలినభూమిలో 50 శాతం మాత్రమే రోడ్డు వేసి మిగతాది వదిలేసారని విమర్శించారు. వెంకటరమణ కాలనీ నుండి పంచలింగాల కూడలి వరకు దాదాపు మూడు కిలోమీటర్ల పైగా రోడ్డు దాటే పరిస్థితి లేకుండా చేశారని విమర్శించారు. ఈ పరిస్థితి ఉమ్మడి రాష్ట్రాల్లో ఎక్కడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకంగా వేసిన సర్వీసు రోడ్లు 6నెలలు తిరగకముందే గుంతలు పడి ప్రమాదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. నిబంధనల ప్రకారం సర్వీస్ రోడ్లు వేయని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలన్నారు. సంతోష్ నగర్ దగ్గర హైవే రోడ్డుపై ప్రమాద సూచికలు,స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలు రోడ్డు దాటేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఇలాగే నిర్లక్ష్యం చేస్తే స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో పిపిఎస్ఎస్ నగర నాయకులు ఎం. నాగరాజు, ఏ .వెంకటేశ్వర్లు, సివి వర్మ, వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు ఎస్ .పీటర్, ఎన్. రఘురామిరెడ్డి, ఎస్.ఉజూర్ హమ్మద్, టి.కృష్ణ, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు రంగారెడ్డి ,తదితరులు

వలసలు నివారించండి : సిపిఎం

ప్రజాశక్తి-పత్తికొండ

ఉపాధి కూలీలకు పనులు కల్పించి , వలసలు నివారించాలని సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి,సిపిఎం నాయకుడు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపిడిఒ ఆఫీస్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభ ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు పాల్గొన్నారు. సిపిఎం కార్యదర్శి రంగారెడ్డి, నాయకుడు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి ,పెద్దహుల్తి సురేంద్ర ఎమ్మెల్యేను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాల్లో కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సిపిఎం నాయకులు తాజ్ ,ప్రభాకర్, గోపాల్ ,రమేష్ పాల్గొన్నారు.

గ్రామ సభలు ప్రశాంతం

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు మండల పరిధిలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. స్వర్ణ గ్రామ పంచాయితీలుగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం కర్నూలు మండలం పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామసభకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించి గ్రామ సర్పంచి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామానికి అవసరమైన వివిధ అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అధికారులు స్వీకరించారు. ఈ మేరకు పలు తీర్మానాలను గ్రామసభ ఆమోదించింది. భవిష్యత్తులోనూ అభివృద్ధికి అవసరమైన పనులను కూడా స్వీకరిస్తామని కర్నూలు ఎంపిడిఒ అనురాధ పేర్కొన్నారు.

ఉల్చాలలో వాదోపవాదాలు

ఉల్చాల గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా కొనసాగింది. గ్రామ సర్పంచి గ్రామసభకు ఆలస్యంగా వచ్చారంటూ టిడిపికి చెందిన కొందరు తప్పు పట్టారు. ఎంపిటిసి అనుచరులు కొంతమంది అనధికారికంగా గ్రామసభ వేదికపై కూర్చోడాన్ని నిరసిస్తూ సర్పంచి అనుచరులు గ్రామసభను బహిష్కరించి అక్కడి నుండి బయటికి వెళ్లిపోయారు. ఎంపిటిసి అనుచరులు అనంతరం గ్రామసభను నిర్వహించారు.

వంతెన నిర్మాణానికి కృషి

- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి

ఫోటో : వంతెనను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని కౌతాళం, ఉపరహాలు గ్రామాల మధ్య భారీ వర్షానికి కూలిపోయిన వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పడిపోయిన వంతెనను పరిశీలించారు. టిడిపి మైనారిటీ నాయకులు టిప్పు సుల్తాన్ వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీ వర్షానికి వంతెన పడిపోవడంతో గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకునేలా కృషి చేయాలని కోరారు. అంతకుముందు కౌతాళం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. టిడిపి నాయకులు వెంకటపతి రాజు, రాజానందు, వీరేష్, వలీ బాష, లింగేషి, మాలపల్లి లక్ష్మన్న, బిజెపి రామకృష్ణ, జనసేన రామాంజి, ఉరుకుంద నాయకులు కురుగోడు, చిరంజీవి, మహాదేవ, నరసన్న, ఈరన్న పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు

కోల్‌కత్తాలోని ఆర్‌జి కార్ మెడికల్ కళాశాలలో వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వీరన్న, ప్రొఫెసర్లు సౌజన్య, సువర్ణ, రాజకుమారి, తులసి, దానమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని తెలిపారు. ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాల వ్యాయామ బోధకులు నరసింహులు పాల్గొన్నారు.

తల్లి పేరుపై ఒక మొక్క నాటాలి

- ప్రిన్సిపల్ మురళీమోహన్

ప్రజాశక్తి - ఆదోని

తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని కళాశాల ప్రిన్సిపల్ మురళీ మోహన్ తెలిపారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ దైవాదీనం రెడ్డి హాజరయి మాట్లాడారు. మొక్కల నుంచి మనుషులు ఎన్నో విషయాలు నేర్చుకోవాలని, చెట్లను చూసి మనిషి నిస్వార్థమైన గుణం కలిగి ఉండాలని తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా నిలబడగలిగే ఆత్మస్థైర్యాన్ని చెట్ల నుంచి నేర్చుకోవాలని తెలిపారు. అధ్యాపకులు ఎర్రిస్వామి, ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్, ఉమాదేవి, వెంకట్రామి రెడ్డి, రాము, మూర్తి పాల్గొన్నారు.

శ్రీమఠంలో విశేష పూజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు విశేష పూజలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల్లో భాగంగా 6వ రోజు శుక్రవారం రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణ కవచాలతో, పట్టు వస్త్రాలతో, వివిధ రకాల పూలమాలలతో అందంగా అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు.

పేరు మార్చిన అధికారులు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

'తహశీల్దార్ మారినా.. మారని పేరు...' అనే శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురమైన వార్తకు అధికారులు స్పందించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో పేరు మార్పులు చేశారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ ఆర్.శివరాముడు పేరుతో మార్పు చేశారు. ఇలాగే ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో 24 గంటల్లోపు సమస్యలను పరిష్కరిస్తే ఆనందపడతామని రైతులు తెలుపుతున్నారు. చిన్న పనికి వారం, వారం తరబడి కార్యాలయం చుట్టూ తిరిగి నలిగిపోతున్నామని పట్టణ, గ్రామీణ ప్రజలు తెలుపుతున్నారు.

సఖ్యతతో విధులు నిర్వర్తించండి

- తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్

ప్రజాశక్తి - చిప్పగిరి

కెజిబివి పాఠశాలలో విధులు నిర్వర్తించే ప్రిన్సిపల్, సిబ్బంది సఖ్యతగా ఉండాలని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ సూచించారు. కెజిబివి పాఠశాలపై పలువురు బాలికల తల్లిదండ్రుల విన్నపం మేరకు శుక్రవారం పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వంటతీరు, విద్యాబోధనపై బాలికలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ సౌజన్యకు, సిబ్బందికి సమన్వయం లేక ఒకరిపైఒకరు ఫిర్యాదులు చేసుకున్నారని తెలిపారు. ఇలాగే ప్రవర్తిస్తే ఉన్న తాధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. అడుగడుగునా సమస్యలు ఉన్నాయని, బియ్యంలో పురుగులున్నా వంట చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇంట్లో కూడా ఇలాగే చేస్తారా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఎక్కడా పరిశుభ్రత లేదని, ఇలా ఉంటే బాలికలు ఎలా చదువుకుంటారని మండిపడ్డారు. తల్లిదండ్రులను విడిచి ఎక్కడి నుంచో ఇక్కడకు బాలికలు వచ్చారని, వీరి కోసం ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. పద్ధతి మార్చుకోకపోతే నోటీసులు ఇచ్చి ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. టిడిపి కన్వీనర్, అడ్వకేట్ వలీ, టిడిపి సీనియర్ నాయకులు సన్నప్ప, మేకల రవి యాదవ్ పాఠశాలకు వచ్చి సమాచారం తెలుసుకున్నారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, జూనియర్ అసిస్టెంట్ రవళి పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, టిడిపి నాయకులు

మూఢనమ్మకాలతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

మృతి చెందిన పెద్ద రంగన్న

అనారోగ్యానికి గురైన ఓ వ్యక్తి ఆస్పత్రికి వెళ్లకుండా మూఢనమ్మకాలతో మంత్రాలతో అంత్రం వేసి బాగు చేస్తానన్న వ్యక్తి మాటలను నమ్మి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్న మరివీడు గ్రామంలో చోటుచేసుకుంది. గోనెగండ్ల సిఐ గంగాధర్ వివరాల మేరకు... ఆస్పరి మండలం వలగొండ గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ తనకు కాళ్ల నొప్పులు నయం చేసుకునేందుకు గోనెగండ్ల మండలం చిన్న మరివీడు గ్రామానికి చెందిన దస్తగిరయ్య దర్గాలో ఉండే బోయ ఖాసీం స్వామిని ఆశ్రయించారు. ఏడు వారాలపాటు దర్గాకు రావాలని స్వామి సూచించారు. నాలుగో వారంలో తన భర్త పెద్ద రంగన్న కూడా అనారోగ్యానికి గురయ్యాడని దర్గాకు వస్తామని స్వామికి తెలిపారు. స్వామి 'ఇక్కడికి వద్దు. నేనే మీ గ్రామానికి వస్తాన'ని తెలిపారు. వారి గ్రామానికి ఈనెల 20న వెళ్లి ఈశ్వరమ్మ ఇంట్లో పూజలు చేశారు. పెద్ద రంగన్నకు నయం కాకపోవడంతో తిరిగి చిన్నమరివీడు గ్రామంలో దర్గాలో ఉన్న స్వామిని ఆశ్రయించారు. అనారోగ్యాన్ని తగ్గిస్తానని చెప్పిన స్వామి మాటలు నమ్మి దర్గాలోనే ఉన్నప్పటికీ వ్యాధి నయం కాకపోగా అనారోగ్యం పెరిగి పెద్ద రంగన్న దర్గాలోనే మృతి చెందారు. మృతుని భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ చేసుకొని దర్యాప్తు తెలిపారు.

In The Court of The MACT Prl. District Judge, Ananthapuramu
M.V.O.P.No:76/2024
Between:
Muddala Rajeswari and others ...**Petitioners**
And
Yerrabati Mohan Reddy and others
...**Respondants**
Notice to Respondant No:1 & 3
R1:Yerrabati Mohan Reddy S/o Yerrabati Venkatarami Reddy D.No:4-149-11-57-4-3, Sreeram Nagar, Dhone, Kurnool District (owner of The Lorry bearing AP-39-X-2124)
R3:Vadde Madhu S/o Vadde Maddaiah, Lorry Driver, R/at D.No:1-596, Jaladurgam, Peapully, (Driver of The Lorry bearing AP-39-X-2124)
పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 29/08/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.GOVINDARAJULU, C.GAFFOOR,
Advocates, Anantapuramu. Cell:9440737413.

పట్టణ ఆధునీకరణకు కృషి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణ ఆధునీకరణకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కర్నూలు బైపాస్ రోడ్డు డివైడర్లలో ఈత మొక్కలు నాటించారు. ఎఇ మదన్ కుమార్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలో ప్రధాన కూడళ్లు, వీధుల్లో నేమ్ బోర్డులను ఏర్పాటు చేశారు. అలాగే గురువారం రాత్రి పట్టణంలో ఒక ఆవు అనారోగ్యంతో ఇబ్బంది పడుతుందని వచ్చిన ఫోన్ కాల్ ఆధారంగా కమిషనర్ ఆవుకు షెల్టర్, మేత ఏర్పాటు చేసి వెటర్నరీ డాక్టర్ ద్వారా చికిత్స చేయించారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి : వ్యకాస

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఉపాధి హామీ చట్టంలో పేద, దళిత రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, నాయకులు పరమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన గ్రామసభలో వ్యకాస ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ పేద, దళిత రైతులకు, అసైన్డ్ భూముల అభివృద్ధికి కృషి చేసేలా పనులు చేపట్టాలన్నారు. చెరువులు, కుంటల్లో పూడిక తీత, పొలాలకు దారులు, పంట పొలాల గట్లు వేయటంతో వంటి పనులు చేపట్టాలన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : విద్యా కమిటీ ఛైర్మన్

ప్రజాశక్తి - నందవరం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని విద్యా కమిటీ ఛైర్మన్ హరికృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని హాలహర్వి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు హాలహర్వి గ్రామ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు తమ ఇళ్ల దగ్గర, పొలాల గట్లపైన మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. నాయకులు బి.నాగరాజు, గోవిందు, రాఘవేంద్ర, చిన్న ఖాసీం పాల్గొన్నారు.

ఖరీఫ్ పంట నమోదు తప్పనిసరి

- ఎఒ శివ శంకర్

ప్రజాశక్తి - హాలహర్వి

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన ప్రతి పంటను ఈ-పంట నమోదు చేసుకోవాలని ఎఒ శివశంకర్, సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత సూచించారు. శుక్రవారం మండలంలోని హాలహర్వి రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను జియో ట్యాగ్ ద్వారా పట్టణంలో చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేయకపోతే, ప్రభుత్వానికి సంబంధించిన సబ్సిడీలు, రైతు భరోసా, ఇన్సూరెన్స్, వర్తించవని చెప్పారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసుపుస్తకం, సర్వే నెంబర్లు తదితర వివరాలు ఈ-క్రాప్ యాప్‌లో పొందుపరుస్తారని తెలిపారు. విఎఎ ఇంద్రజ పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాశం జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆలూరు

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు మండలంలోని అరికెర గురుకులంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్ రాజు, ఉపాధ్యాయులు మనోరాజు, లక్ష్మన్న, ప్రదీప్‌లు టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మద్రాసు నుంచి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రిగా పని చేశారని తెలిపారు. కర్నూలు రాజధానిగా చేసుకున్నారని చెప్పారు.

'హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

విద్యార్థులను బాల కార్మికులుగా తయారు చేస్తున్న ఎమ్మిగనూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌యుఎస్ఎఫ్ నాయకులు కోరారు. శుక్రవారం ఆర్‌యుఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం. ఈ సందర్భంగా ఆర్‌యుఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడారు. చదువుకోవాల్సిన విద్యార్థుల చేత పనులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్‌యుఎస్ఎఫ్ నాయకులు రాజేష్, రామ, చంద్ర పాల్గొన్నారు.

డ్రెయినేజీ నీటి మధ్య వంటశాల

- టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ వరదరాజులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటశాల డ్రెయినేజీ నీటి మధ్య ఉండడం బాధాకరమని టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాల కమిటీ ఛైర్మన్ నరసింహ, ప్రధానోపాధ్యాయులు హంపయ్యతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి పాఠశాల ఆవరణం వర్షపు నీరు చేరగా హోటల్ అబోడే, పాత ఆర్అండ్‌బి అతిథి గృహం, తహశీల్దార్ కార్యాలయం, ఆర్‌టిసి బస్టాండ్ వద్ద వర్షపు నీరు నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక వంటశాల వద్ద వర్షపు నీటితో పాటు డ్రెయినేజీ నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. అక్కడే విద్యార్థులకు వంట చేయడం, భోజనాలు వడ్డించడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. వెంటనే స్పందించి పాఠశాల నిధులతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో నిధులు లేవని ప్రధానోపాధ్యాయులు చెప్పారు. నిధుల ఖర్చు విషయంపై టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వరదరాజులు తెలిపారు. టిడిపి ఎంపిటిసి నక్కి వెంకటేష్, నాయకులు మేకల నరసింహ, శివ, డేవిడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వెంకటేష్ ఉన్నారు.

పాఠశాలను పరిశీలిస్తున్న నాయకులు

రూ.19 కోట్లతో తాగు నీటి సరఫరా

- కున్నూరు గ్రామసభలో ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

రూ.19 కోట్లతో మండలంలోని వివిధ గ్రామాలకు పరిశుభ్రమైన తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కున్నూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఆయన హాజరయి మాట్లాడారు. కున్నూరు లాంటి మారుమూల గ్రామాలకు సైతం నాయకులు, మండల అధికారులు తరలివచ్చి గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయి, ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలి, మీకు ఏం కావాలని అడిగి మరీ తెలుసుకొని పరిష్కరించే ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా గ్రామసభ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కున్నూరు గ్రామంలో తాగునీటి సమస్యతోపాటు ఫ్లోరైడ్ నీటితో ప్రజలు బాధ పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు రూ.19 కోట్లతో కున్నూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి త్వరలోనే పరిశుభ్రమైన తాగునీటిని అందిస్తామని తెలిపారు. టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసా, మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి, తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఉపాధి ఇసి ఉస్మాన్ పాల్గొన్నారు. అలాగే గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. సర్పంచి హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ... మేజర్ పంచాయతీలో రూ.1.30 కోట్లతో 11 పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. గ్రామంలో 14 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని, వాటిలో సగం సెంటర్లకు నిర్మించిన భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని, అసంపూర్తి భవనాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించి పూర్తి చేయాలని అంగన్వాడీ టీచర్లు పుష్పావతి, వరలక్ష్మి గ్రామసభ దృష్టికి తెచ్చారు. మాజీ సర్పంచి రహమతుల్లా, టిడిపి నాయకులు రమేష్ నాయుడు, అల్లబండ మిన్నెల్లా, రమేష్ నాయుడు, అక్బర్, దరగల మాబు, మహేల రహమతుల్లా, జనసేన నాయకులు గానిగా బాష పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని ఇస్వీ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఏ గ్రామ సభలో గ్రామంలో ప్రజలు వలస వెళ్లకుండా గ్రామాల్లోని ఎప్పుడు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో గ్రామంలో వివిధ రకాల ఉపాధి పనులను గుర్తించారు. సర్పంచి శ్యామల, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రామ నాయకులు పీరా, నరసింహులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. బనవాసిలో టిడిపి గ్రామ అధ్యక్షులు కె.అశోక్ కుమార్ మాట్లాడారు. **మంత్రాలయం** పంచాయతీ కార్యాలయం వద్ద ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి అధ్యక్షతన ప్రోగ్రాం కన్వీనర్ అమరేంద్ర ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 21 రోడ్లకు 3,765 మీటర్ల సిసి రోడ్లకు అంచనాలు వేసి ఆమోదం తెలిపారు. మంత్రాలయంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం రూ.1.78 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు గ్రామ కార్యనిర్వాహణాధికారి నాగరాజు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, పట్టణ ఇన్‌ఛార్జీ వరదరాజులు, మండల ఉపాధ్యక్షులు పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసిలు గణదాళం వెంకటేష్, నక్కి వెంకటేష్, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, టిడిపి నాయకులు చిన్న సుంకప్ప, హండే అనుమంతు, వట్టెప్ప గారి నరసింహ, వనికె నాగరాజు, గనేకంటి రామకృష్ణ, ఏబు, శివ, విద్యుత్ శాఖ ఎఇ గోవిందు, వైసిపి నాయకులు శివ, రాము, వార్డు సభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని వల్లూరు గ్రామంలో సర్పంచి పంపాపతి గౌడ్ నిర్వహించిన గ్రామ సభకు కూటమి నాయకులు రాఘవేంద్ర రెడ్డి, అడివప్ప గౌడ్, సురేష్ నాయుడు, జనసేన లక్ష్మన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ సభలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ శాఖల అధికారులతో సమస్యల పట్ల చర్చించారు. అనంతరం నాయకులకు సన్మానం చేశారు. మండలంలో వివిధ పంచాయతీల్లో సర్పంచి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. కౌతాళంలో సర్పంచి పాల్ దినకరన్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో టిడిపి నాయకులు వెంకటపతి రాజు, వీరేష్, బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన నాయకులు రామాంజి, ఉప సర్పంచి తిక్కయ్య పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలోని 16 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఇన్‌ఛార్జీ తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, ఇఒఆర్‌డి బాలన్న, ఎఒ జయలక్ష్మి మాట్లాడారు. గ్రామ సభల్లో ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని

గోనెగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

పంచాయతీల్లో తీర్మానం చేసిన తర్వాత పనులను మొదలు పెడతారని అధికారులు తెలిపారు. నేమకల్లు గ్రామంలో సర్పంచి ప్రేమ్ కుమార్, టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి పంచాయతీ కార్యాలయానికి నివేదించారు. రామదుర్గం సర్పంచి రోహిణి ఆధ్వర్యంలో గ్రామ సభను ప్రజల సమక్షంలో నిర్వహించారు. చిప్పగిరిలో సర్పంచి గోవిందరాజులు, ఎంపిటిసి రజిని, పంచాయతీ కార్యదర్శి సురేంద్ర పనులను గుర్తించి తీర్మానానికి పంపారు. ఎపిఎం నాగార్జున, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మనోహర్ పాల్గొన్నారు. **నందవరం** మేజర్ పంచాయతీలో సర్పంచి తోట సావిత్రమ్మ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ అధికారి జయన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని తాగునీరు, వీధిలైట్లు, రోడ్ల సమస్యలపై ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఉపాధి అధికారి నూర్జహాన్, టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్, ఎంపిడిఒ దశరథ రామయ్య, వైసిపి నాయకులు శివారెడ్డిగౌడ్, రమేషప్పగౌడ్, టిడిపి నాయకులు రెహమాన్ బాష, రఫీక్ పాల్గొన్నారు. **కోసిగి** మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఎస్.అయ్యమ్మ అధ్యక్షతన ఇఒ తిరుమలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు, డ్రెయినేజీలు, సిసి రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యలపై చర్చించారు. ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఎంపిపి లవకుశ ఈరన్న, మాణిక్యరాజు, టిడిపి నాయకులు ముత్తిరెడ్డి, రామ్ రెడ్డి, అయ్యన్న, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, భరద్వాజ్ శెట్టి, మహాదేవా పాల్గొన్నారు. **దేవనకొండ** మండలం తెర్నేకల్‌లో సర్పంచి అరుణ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... గ్రామంలో నీటి సమస్య, సిసి రోడ్ల నిర్మాణం, హంద్రీ వాగులో ఇసుక అక్రమ రవాణా నివారణ, కంప చెట్ల తొలగింపునకు తీర్మానం చేసినట్లు తెలిపారు. అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి నరసరావు ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందించారు.

ఆస్పరిలో ఆలస్యంగా గ్రామసభ

ఆస్పరి : కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభ అధికారుల నిర్లక్ష్యంతో ఆలస్యంగా ప్రారంభమైంది. మండలంలోని 21 గ్రామ సచివాలయాల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఆస్పరిలో 10 గంటలకు జరగాల్సిన గ్రామసభ తహశీల్దార్ శివశంకర్ నాయక్ రాకతో 11.30 గంటలకు ప్రారంభమైంది. పంచాయతీ కార్యదర్శి జంప్ల నాయక్ అధ్యక్షత వహించారు. టిడిపి, జనసేన నాయకులు కృష్ణా, సంజప్ప, అరవింద్ మాట్లాడుతూ... గ్రామంలో 15, 20 రోజులకోసారి నీరు సరఫరా చేస్తున్నారని, కర్నూలు రోడ్డులోని నాగమ్మ దేవాలయం దగ్గర ఉన్న ఉప్పు నీరు తాగడానికి, వాడుకోవడానికి రాకపోయినా గత్యంతరం లేక ఆలూరు, పత్తికొండ రోడ్డు పక్కన ఉన్న కాలనీ వాసులు ఆ నీటినే పట్టుకుంటున్నారని తెలిపారు. ఉప్పు నీరు వారానికి రెండు రోజులు వదులుతున్నారని, గ్రామంలో నీటి సమస్య లేదని సర్పంచి, పంచాయతీ కార్యదర్శి చెప్పుకుంటున్నారని చెప్పారు. నాగనాథనహళ్లి నుంచి ఆస్పరి మండలానికి వచ్చే పైపులైనుకు ఆదోని మండలంలోని ఆరు గ్రామాలకు ఉన్న అక్రమ కలెక్షన్లను తొలగించి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా ఎస్సీ నాగేశ్వర రావును కోరారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్సీ మాట్లాడుతూ... ఆదోని మండలంలోని ఆరు గ్రామాలకు ఉన్న అక్రమ కలెక్షన్లను తొలగించి ఆస్పరి మండలానికి సక్రమంగా నీరందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలోని మెయిన్ బజార్ సిసి రోడ్డు, డ్రెయినేజీ కాలువలు, పొలాలకు వెళ్లే గుత్తి ఓని రస్తా, మర్లకుంట రస్తాలకు రోడ్లు వేయాలని, చెరువుకు నీరు నింపాలని కోరారు. అనంతరం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చెరువులు, చెక్ డ్యాం, కుంటల్లో పూడికతీత పనులు, అసైన్డ్ భూముల పొలాలకు రస్తాలు, సన్న కారు రైతుల పొలాల్లో పంట కోతలు, కలుపు, గట్లు వేయడం, పండ్ల తోట పెంపకం, శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు, రెండు పూటల హాజరు విధానం రద్దు చేసి, పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, మధు రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, ఎంపిపి ఉమాదేవి, సర్పంచులు తిమ్మక్క, లక్ష్మి, విజయలక్ష్మి, లతశ్రీ, నాయకులు పెద్దయ్య, రామాంజినేయులు, వీరభద్రి, శివ, తిమ్మప్ప, కౌలుట్ల, రాజన్న గౌడ్, ప్రకాష్ పాల్గొన్నారు.

కౌతాళంలో మాట్లాడుతున్న రాఘవేంద్ర రెడ్డి

చిప్పగిరి : నేమకల్లులో మాట్లాడుతున్న ఇఒఆర్‌డి బాలన్న

నందవరంలో మాట్లాడుతున్న గురురాజ్ దేశాయ్

కోసిగిలో మాట్లాడుతున్న సర్పంచి అయ్యమ్మ

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070
రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: హెచ్‌నెం.2-417బి1, గ్రౌండు ఫ్లోర్, ఆదర్శనగర్, బాలాజి కాంప్లెక్స్, కేశవరెడ్డి స్కూల్ ప్రక్కన, నంద్యాల, కర్నూలు జిల్లా, ఎ.పి వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESALA00977528/**1253678, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీపతి మధుబాస్కర్, తండ్రి: మద్దిలేటి, 2) శ్రీపతి ఆదిలక్ష్మీ, భర్త: భాస్కర్, ఇంటి హెచ్.నెం.3-113, యస్‌సి కాలని, సోల్‌దేర్‌దిన్నె (గ్రామం), కోయిల్‌కుంట్ల (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518134, 3) గంటా పుల్లయ్య, తండ్రి: నాగన్న, హెచ్‌నెం.3-111/9, యస్‌సి కాలని, సోల్‌దేర్‌దిన్నె (గ్రామం), కోయిల్‌కుంట్ల (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518134. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,50,556/- (ఒక లక్ష యాభైవేల ఐదువందల యాభైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, కోయలగుంట మండలం, సౌదర్‌దిన్నె (గ్రా), హెచ్‌నెం.3-113, సర్వే నెం.35లోని 41 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: సంగు లక్ష్మయ్య గారి ఇల్లు, తూర్పు: శ్రీపతి మధుబాస్కర్ గారి స్థలం, దక్షిణం: కామిరెడ్డి గారి ఖాళీ స్థలం, ఉత్తరం: రాస్తా.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESALA01016021/**1306678, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** కోవెల నడిపెన్న, తండ్రి: పుల్లయ్య 2) కోవెల ప్రశాంతి, భర్త: నడిపెన్న ఇరువురి ఇంటి హెచ్.నెం.5-6, యస్‌సి కాలని, హరివరం (గ్రామం), ఉయ్యాలవాడ (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518155, 3) మద్దూరి ప్రసాద్, తండ్రి:యెహోను, హెచ్‌నెం.5-129, యస్‌సి కాలని, హరివరం (గ్రామం), ఉయ్యాలవాడ (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518155. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,38,276/- (ఒక లక్ష ముప్పైఎనిమిదివేల రెండువందల డెబ్బైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, ఉయ్యాలవాడ (మండలం), హరివరం (గ్రా), హెచ్‌నెం.5-6, సర్వే నెం.44/1లోని 64 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: డి. ఆబేలు గారి స్థలం, తూర్పు: రాస్తా, దక్షిణం: కె.జయపాల్ గారి ఇల్లు, ఉత్తరం: కె.బాబు గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNDL00645887/**792491, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** అన్నపురెడ్డి రాజు, 2) అన్నపురెడ్డి పద్మావతమ్మ, ఇరువురి ఇంటి హెచ్.నెం.4-108, యస్‌సి కాలని, భీమవరం (గ్రామం), నంద్యాల (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518523, 3) గుండి దేవదాసు, హెచ్‌నెం.2/8, యస్‌సి కాలని, భీమవరం (గ్రామం), నంద్యాల (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518523. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,25,565/- (ఒక లక్ష ఇరవైఐదువేల ఐదువందల అరవైఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, నంద్యాల మంలం, బీమవరం (గ్రా), హెచ్‌నెం.4-1083, సర్వే నెం.225/ఎలోని 125 చ॥అడుగుల గల ఆస్థికి **హద్దులు:** పడమర: కాలె రాజు గారి ఇల్లు, తూర్పు: రాస్తా, దక్షిణం: ఎ. మరియమ్మ గారి ఇల్లు, ఉత్తరం:అన్నపు రెడ్డి పులిరాజు గారి ఇల్లు.

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNDL00890206/**1111354, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** నట్టల వెంకటేశ్వర్లు, తండ్రి: వెంకట సుబ్బారావు 2) నట్టల జగ్గమ్మ, భర్త: వెంకటేశ్వర్లు ఇరువురి ఇంటి హెచ్.నెం.1-136-2, యం.కృష్ణపురం (గ్రామం), గోస్పాడు (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518573, 3) నట్టల చంద్రయ్య, తండ్రి: వెంకటేశ్వర్లు, హెచ్‌నెం.1-59, యం.కృష్ణపురం (గ్రామం), గోస్పాడు (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518573. **డిమాండ్ నోటీసు తేది:**11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,43,508/- (ఒక లక్ష నలభైమూడువేల ఐదువందల ఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, గోసపాడు మండలం, యం.కృష్ణపురం (గ్రా), హెచ్‌నెం.1-136-2, సర్వే నెం.360లోని 39 చ॥అడుగుల గల ఆస్థికి **హద్దులు:** పడమర:యన్. శేషమ్మ కొట్టం, తూర్పు: యన్.వెంకటమ్మ కొట్టం, దక్షిణం: రాస్తా, ఉత్తరం:జి. గురవయ్య గారి ఖాళీ స్థలం.

వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNDL00914587/**1162779, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** నట్టల దేవదాసు, తండ్రి: వెంకట పుల్లయ్య 2) నట్టల లక్ష్మీదేవి, భర్త: దేవదాసు ఇరువురి ఇంటి హెచ్.నెం.1-141, యం.కృష్ణపురం (గ్రామం), గోస్పాడు (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518573 3) శనిక మత్తయ్య, తండ్రి: చిన్నబాలన్న, హెచ్.నెం.1-146, చాగలమర్రి (గ్రామం & మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518553. **డిమాండ్ నోటీసు తేది:**11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,47,573/- (ఒక లక్ష నలభైఏడువేల ఐదువందల డెబ్బైమూడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, గోసపాడు మండలం, యం.కృష్ణపురం (గ్రా), హెచ్‌నెం.1-141, సర్వే నెం.360లోని 87 చ॥అడుగుల గల ఆస్థికి **హద్దులు:** పడమర:నట్టల లక్ష్మీదేవి గారి ఇల్లు, తూర్పు: గంగిపోగు ఆరోగ్యం గారి ఇల్లు, దక్షిణం: పుటికె ఆనందం గారి ఇల్లు, ఉత్తరం:రాస్తా.

వ.నెం.6, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESALA00983645/**1257675, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** మిట్టపల్లె ఆల్ఫ్రెడ్, తండ్రి: సంజన్న, 2) మిట్టపల్లె అన్నమ్మ, భర్త: సంజన్న 3) మిట్టపల్లె రాముడు, తండ్రి: సంజన్న 4) మిట్టపల్లె శిరీష, భర్త:రాముడు వీరందరి ఇంటి హెచ్.నెం.5-85, హరివరం (గ్రామం), ఉయ్యాలవాడ (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518134 5) మిట్టపల్లె పెద్దదస్తగిరి, తండ్రి: ఖాశీం, హెచ్.నెం.5-87, హరివరం (గ్రామం), ఉయ్యాలవాడ (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518134. **డిమాండ్ నోటీసు తేది:**11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,51,245/- (ఒక లక్ష యాభైఒక్కవెయ్యి రెండువందల నలభైఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**21-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, ఉయ్యాలవాడ (మండలం), హరివరం (గ్రా), హెచ్‌నెం.5-85, సర్వే నెం.44లోని 67 చ॥అడుగుల ఆస్థికి **హద్దులు:** పడమర: యస్. సత్యబాబు గారి ఇల్లు, తూర్పు: యం. ప్రమీలా గారి ఇల్లు, దక్షిణం: రాస్తా, ఉత్తరం: రాస్తా.

వ.నెం.7, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNDL00767577/**946274, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** సాకె నరహరి, తండ్రి: సారప్ప, 2) సాకె గిరిజకుమారి, భర్త: నరహరి ఇరువురి ఇంటి డోర్.నెం.4-9, తిమ్మాపురం (గ్రామం), మహానంది (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518512 3) మంద సహదేవులు, తండ్రి: చిన్న నాదయ్య, హెచ్.నెం.1-109, తిమ్మాపురం (గ్రామం), మహానంది (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518512. **డిమాండ్ నోటీసు తేది:**11-09-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,65,274/- (ఒక లక్ష అరవైఐదువేల రెండువందల డెబ్బైనాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, మహానంది మండలం, తిమ్మాపురం (గ్రా), హెచ్‌నెం.4-9, సర్వే నెం.35లోని 64 చ॥అడుగులు గల **హద్దులు:** పడమర: యస్. చిన్నబాలయ్య కొట్టం, తూర్పు: ఖాళీ స్థలం & రాస్తా, దక్షిణం: టి.నాగపుల్లయ్య గారి ఇల్లు, ఉత్తరం: యం.చెంచయ్య కొట్టం.

వ.నెం.8, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESNDL01037982/**1334964, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** యర్రవండ్ల పెద్దఒబన్న, తండ్రి: ఓబులేసు 2) యర్రవండ్ల లక్ష్మీదేవి, భర్త: ఒబన్న, ఇరువురి ఇంటి హెచ్.నెం.1-131ఎ, యస్‌సి కాలని, యం.కృష్ణపురం (గ్రామం), గోస్పాడు (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518573 3) నట్టల వెంకట రమణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హెచ్.నెం.6-69, యస్‌సి కాలని, యం.కృష్ణపురం (గ్రామం), గోస్పాడు (మండలం), కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518573. **డిమాండ్ నోటీసు తేది:**15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,18,417/- (ఒక లక్ష పద్దెనిమిదివేల నాలుగువందల పదిహేడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**20-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, కర్నూలు జిల్లా, గోసపాడు మండలం, యం.కృష్ణపురం (గ్రా), హెచ్‌నెం.1-131ఎ, సర్వే నెం.366లోని 57 చ॥అడుగుల గల ఆస్థికి **హద్దులు:** పడమర:యర్రవండ్ల సుబ్బారాయుడు గారి ఇల్లు, తూర్పు: నట్టల శివ గారి ఇల్లు మరియు రాస్తా, దక్షిణం: గంగిపోగు ఆరోగ్యం గారి ఇల్లు, ఉత్తరం: యర్రవండ్ల శ్రీనివాసులు గారి ఇల్లు.

స్థలం: నంద్యాల **సం/- అధీకృత అధికారి**
తేది: 20-08-2024 **M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**